అందరికీ శుభోదయం ... గౌరవనీయ ప్రిన్సిపాల్, ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు నా ప్రియమై న మిత్రులారా, మొదట, మీ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశ ప్రజలంతా ఈరోజు జరుపుకుంటున్నారు. 1947 ఆగస్టు పదిహేనున భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వాన్నుంచి విడుదలయింది. దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకట ంచి అమలు చేస్తోంది.

ప్రతియేటా నేట ఆగస్ట్ 15న జాతీయ జ ండాను ఎగురవేయడం, స్వాతంత్ర్య దినోత్సవం సంబరాలను జరుపుకోవడం, త్యాగధనుల త్యాగా లను, పోరాట వీరుల, ధీరుల గాధలను స్మరిం చుకోవడం ఆనవాయితీ. అమాయకుల ఆవేదనలో, పేదల ఆక్రందనలో, సగటు జీవులవ్వ రాగ్యంలో చాలావరకు వాస్తవం ఉంది.

రెండవ ప్రపంచ యుద్ధంలో సర్వస్వం కోల్పోయిన జపాన్, జర్మనీ వంట దేశాలు ం ండు దశాబ్దాల కిందటనే అభివృద్ధి చ ందిన దేశాల జాబితాలో స్థానం ఎ ందాయి. ఇంకా.. మనం అభివృద్ధి చ ందుతున్న దేశాల స్థానంలోనే ఉన్నామేతప్ప... ప్ప క్రమంలో ఎప్పుడు స్థానం లభిస్తుందో తెలియని స్థితి ఎ లక ంది. కాగా... భారత ప్రధాని నం ంద్ర మోడీ ఉక్కు సంకల్పంతో ఎవరికీ అదరక, బెదరక జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో 370 ఆర్టికలను రద్దు చేయడమేగాక 35ఎ చట్టాన్ని కూడా ఎత్తివేయడంతో జమ్ము, కాశ్మీర్ మనదేశంలో అక్షరాల అంతర్భాగం అయింది.

భారత స్వాతంత్ర్య సంగ్రామంలో అనేక మంది యోధులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా స్వాతంత్ర్యాన్ని సాధించారు. ఆనాట యోధులకలలు నేట కీ సాకారం కాలేదు.

నేడు భారతదేశం 75వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్న శుభదినం. భారతదేశ చరిత్రలో మరచిపోలేని, మరపురాని చారిత్రక క్షణాలకు అద్దం పట్టే రోజిది. బ్రిటిష్ నిరంకుశ రాజరికపు పదఘట్టన లలో దాదాపు ం ండు శతాబ్దాల పాటు తీవ్ర పోరాటాలు, సంఘర్షణల మధ్య జాతి మొత్తం నలిగిపోయిన అనంతరం భారతీయ ఉప ఖండం స్వాతంత్ర్యం ఎ ందిన దినం ఆగస్టు 15. స్వాతంత్యం సిద్ధించిన తర్వాతే భారత్ ప్రపంచంలోనే అతి ఎ ద్దప్రజాస్వామికంగా అవతరించిందన్నది వాస్తవం. శ్వేత జాత్యహంకారం ఈ నేలమీద నివసించే ప్రజ లను నల్ల కుక్కలుగా ముద్రించి శ్వాస పీల్చడానికి కూడా అనుమతి ఎ ందాలంటూ ఆదేశించిన బ్రిటిష్ దుర్భర పాలన నుంచి అష్టకష్టాలు పడి సిద్ధింపజ సుకున్న స్వాతంత్ర్యం మనది. అహి ంసా పోరాటాలు, హింసాత్మక పోరాటాలు, జాతీయ విప్లవోద్య మాలు ముప్పేటగా తలపడిన అనంతరం మాత్రమే పరాయి పాలన నుంచి మనం స్వతంత్ర వాయువులను పీల్చుకోగలిగాం. ఈ దేశం కోసం నిండు మనస్సుతో తపనపడిన లక్షలాది స్వాతంత్ర్య పోరాట వీరుల, వీరనారుల త్యాగ ఫలమే స్వాతంత్ర్యం. వారి చిరకాల స్వప్నాలు సాకారమై న క్షణం నుంచే, వారి ప్రాణ త్యాగాలు ఫలించిన క్షణం నుంచే మనం స్వతంత్ర భారతీయులమయ్యాం. జాతీయ వాదం, దేశభక్తి ం ండు జోడ ద్దల్లా దేశ పునర్నిర్మాణానికి నాంది పలికిన రోజు 1947 ఆగస్టు 15.